నవతెలంగాణ
1
మెదక్
శనివారం | 06 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



నవతెంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూ కేజీ, ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ డి. బాలకిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని, రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలతో యాక్టివిటీ బేస్, లర్నింగ్ రైటింగ్ , రీడింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కింగ్స్టన్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. అనంతరెడ్డి, లైఫ్ కోచ్ బొడ్డు వినోద్ కుమార్ పాల్గొన్నారు. అకాడమిక్ ఎక్సలెన్స్ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.సుమారు 250 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తూ కేసీఆర్ పర్యటన..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ రాజీవ్ రహదారిపై శాసనసభ పక్ష నేత కేసీఆర్ శుక్రవారం మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ తో కలిసి బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాల బీఆర్ఎస్ శ్రేణులకు, రైతులకు అభివాదం చేస్తూ కరీంనగర్ జిల్లా పర్యటన సాగించారు. ఎరి పోయిన వరిపైరును కేసీఆర్ కు రైతులు చూపించారు.



రైతు రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రైతు రుణమాఫీ వెంటనే చేయాలిని ఓబీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి ఆదేశాలతో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ వద్ద కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎం. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు వెంటనే మాఫీ చేస్తామని రైతులకు మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలవుతున్నా.. రైతులకు ఇంతవరకు చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని.. అదేవిధంగా సాగితే రేవంత్ రెడ్డికి కూడా కేసీఆర్ గతి పడుతుందని హెచ్చరించారు. మ.ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల సమస్యల గురించి తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్9904119119 ఇవ్వడం జరిగిందన్నారు.ఈ నెంబర్ను రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదోని రవీందర్, రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోట చంద్రశేఖర్ ,అసెంబ్లీ ప్రబారి గురువా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాణిక్ రావు, అనంతరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో రాజకీయ కొట్లాటలొద్దు

- నీలం మధుకు నియోజకవర్గం నుంచి 15000 మెజార్టీ ఇవ్వాలి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి రాజకీయ కొట్లాటలొద్దని సమైక్యంగా పనిచేసి ప్రజల సంక్షేమానికి కృషి చేద్దామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు 15000 మెజార్టీ ఇవ్వాలన్నారు. మల్కాపూర్ చింతల్లోని ఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 13న మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సంగారెడ్డి నియోజకవర్గానికి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి సంగారెడ్డి ఇంచార్జ్ కొండ సురేఖ హాజరవుతారన్నారు. నియోజకవర్గానికి నిధులు తెచ్చే బాధ్యత తనదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్కు తీర్పు ఇచ్చారు కాబట్టి.. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ గొడవలు పడొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రోటోకాల్ కోసం టీఎస్ఐఐసి, డిసిసి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్రెడ్డి అందుబాటులో ఉంటారన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో చర్చలు జరిపి పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. ఏ సమస్య ఉన్నా పేపర్ పై రాసి పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తమదే ఉన్నదని.. సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. సదాశివపేట, కొండాపూర్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను.. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగుకున్నదని వాటిని తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జయ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు వై.ప్రభు, సదాశిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ కుమార్, ఎంపీపీ మనోజ్ రెడ్డి, గొల్లపల్లి సొసైటీ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఎంపీటీసీల పురం అధ్యక్షులు భాస్కర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్,పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-చేర్యాల

అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ సంపదను ప్రైవేటీకరణ పేరుతో బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్న బిజెపిని చిత్తుగా ఓడించాలని, ఈ పార్లమెంటు ఎన్నికల సమయంలో సిపిఐ(ఎం) కార్యకర్తలు అలు పెరగకుండా ఎండి జహంగీర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం) గెలుపుకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు శక్తి వంచన లేకుండా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు మల్కని ఎల్లయ్య, నాగపురి కనకయ్య, దర్శనం రమేష్, రేపాక కుమార్, ఎండి. కరీం పాల్గొన్నారు.

నేటి కాంగ్రెస్ జనజాతరణ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కల్హేర్



తుక్కుగూడలో నేడు(శనివారం) జరిగే జన జాగరణ కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ జన జాగరణ సభకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ ప్రస్తుత ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ సెట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

కలహాలొదిలి..
కలిసిపోయేరా!



- ట్రబుల్స్ మధ్య డబుల్ సూటర్స్గా ఎలా సాధ్యం
- చెంప చెల్లుమనిపించేంత బాధ..అయినా సహరించేరా
- పటాన్చెరు నియోజకవర్గంలో 'కాట' కనికరిస్తే మెజార్టీ
- పార్టీలో కొత్త...నాయకులతో సంబంధాలూ కొత్తే
- కాంగ్రెస్లో ఓడిన వాళ్లే నియోజకవర్గ ఇంచార్జీలు
- చేతినిండ పైకమిస్తే తప్ప కదిలే పరిస్థితి ఏదీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయప్రతినిధి

సువ్వా నేనా అంటూ తలపడిన ఆ ఇద్దరు నేతలు కలహాలు వదిలి కలిసిపోయేరా..? అనేక ట్రబుల్స్ మధ్య డబుల్ సూటర్స్గా మారడం సాధ్యమేనా..? చెంప చెల్లుమనిపించేంత కోపం, బాధ... అయినా సహకారం అందించడం జరుగుతుందా..? పార్టీలో కొత్త... నాయకులతో సంబంధాలూ కొత్తే. ఆరు నియోజకవర్గాల్లో ఓడిన నాయకులే ఇంచార్జీలు. చేతినిండా పైకమిస్తే తప్ప కదిలి పనిచేసేదుండదు. ఇలాంటి పరిస్థితుల్ని అధిగమించి నెట్టుకురావడం మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు అగ్ని పరీక్ష అనక తప్పదు. కీలకమైన పటాన్చెరు నియోజకవర్గంలో కాట శ్రీనివాస గౌడ్ సంపూర్ణంగా సహకరిస్తే తప్ప అక్కడ మెజార్టీ సాధించడం కష్టమే. మెదక్, దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, నర్సాపూర్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో లీడర్లను మచ్చిక చేసుకుంటే తప్ప క్యాడర్ మద్దతు దొరకదు. ఇలాంటి పరిస్థితుల్ని అధిగమించి నీలం మధు ఏ మేరకు సఫలీకృతమవుతారో వేచి చూడాలి.

వైరం వీడేనా...సయోధ్య కుదిరేనా..?

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న నీలం మధుకు పార్టీలోనే ఎదురీత తప్పట్లేదు. బీఆర్ఎస్లో పనిచేసిన మధు పటాన్చెరులో కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస గౌడ్కు వ్యతిరేకంగా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్లో చేరి ఎమ్మెల్యే టికెట్ కోసం ఢిల్లీలో మకాం వేసి తీవ్రంగా ప్రయత్నం చేశారు. కాట శ్రీనివాస్కు కాకుండా తనకు టికెట్ ఇవ్వాలని సీఎం రేవంత్రెడ్డి ఇతర నాయకుల అండతో ప్రయత్నించారు. తీరా దామోదర రాజనర్సింహ పట్టుపట్టి తన అనుచరుడైన కాట శ్రీనివాస్ గౌడ్కే ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకున్న విషయం విధితమే. కాంగ్రెస్లోనే ఉండి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిన కాట గెలుపు కోసం పనిచేయాల్సిన నీలం మధు పార్టీని వీడది బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసి 40 వేల ఓట్లు సాధించారు. ద్విముఖ పోటీ కాస్త త్రిముఖ పోటీగా మారడం, నీలం మధుకు భారీ ఓట్లు రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ఓటమికి దారి తీసింది. కొద్ది పాటి ఓట్ల తేడాతోనే కాట ఓటమిపాలయ్యారు. దీంతో కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరగణం తీవ్ర మనోవేదనకు గురైంది. కాట కుటుంబం సైతం నీలం మధు వల్లనే ఓడిపోయామంటూ బహిరంగంగానే ప్రకటించింది. ఓటమి బాధను మర్చిపోకముందే నీలం మధును కాంగ్రెస్లో తిరిగి చేర్చుకుని ఏకంగా ఎంపీ టికెట్ ఇచ్చారు. ఇదంతా కాట శ్రీనివాస్ దంపతులు జీర్ణించుకోలేకపోయారు. ఇంతలోనే జిల్లా ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ మధ్యవర్తిగా రంగంలోకి దిగి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ మధ్య రాజీ కుదిరేందుకు ప్రయత్నించారు. నీలం మధును వెంట తీసుకొని ఏకంగా కాట శ్రీనివాస్ ఇంటికెళ్లారు. అక్కడ విచిత్రమైన సన్నివేశం చోటు చేసుకుంది. తమ రాజకీయ భవిష్యత్‌ను నాశనం చేసిన వ్యక్తియే తన ఇంటికి రావడంతో కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుధారాణి ఆగ్రహంతో ఊగిపోయిన పరిస్థితి. మంత్రి సురేఖ ఎదుటే నీలం మధు చెంప పగలగొట్టాలని పిస్తుందంటూ సుధారాణి ఆవేశం వ్యక్తం చేశారంటే ఆమె ఎంత బాధ, కోపంతో ఉన్నారో అర్థం కానిదికాదు. అసెంబ్లీ ఎన్నికల వేళ వ్యక్తిగత దూషణలకు దిగిన వ్యక్తితో ఎలా కలిసి పని చేయాలంటూ మంత్రితో తమ అయిష్టాన్ని వ్యక్తం చేసిన కాట దంపతులు ఏ మేరకు నీలం మధుతో కలిసి పనిచేస్తారంది వేచి చూడాలి. తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభకు జన సమీకరణ చేసేందుకు నిర్వహించిన నియోజక వర్గ సమావేశంలో నీలం మధు, కాట శ్రీనివాస్లు చేతులు కలిపడం విశేషం. డబుల్ సూటర్స్గా పనిచేస్తావంటూ నీలం మధు ప్రకటించగా కలహాలు వీడది కలిసిపోయావంటూ కాట శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. వీరిద్దరి కలయి కను కిందిస్థాయి క్యాడర్ ఏ మేరకు స్వీకరిస్తుందో చూడాలి మరి.

ఏడు నియోజకర్గాల్లో బుజ్జగింతలే..

నీలం మధు కాంగ్రెస్ పార్టీలో చేరడం కొత్త కావడంతో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ స్థానియ నాయకత్వాన్ని బుజ్జగించడం, మద్దతివ్వాలని కోరడంతోనే సరిపోతుంది. అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆయన నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, మెదక్ నియోజకవర్గాలకు వెళ్లి నాయకుల్ని కలిసొచ్చారు. మైనంపల్లి హనుమంతారావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు, నియోజకవర్గ ఇంచార్జీలు ఆవుల రాజిరెడ్డి, తూకుంటా నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాసరెడ్డి, పూజల హరికృష్ణను కలిసొచ్చారు. మెదక్‌లో తప్ప ఆరు నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్ నాయకులు ఓడిపోయి ఉన్నారు. వీరం తా కూడా చేతినిండ పైకం అందితే తప్ప కదిలి పనిచేయని పరిస్థితి ఉందని స్థానిక నాయకత్వం అభిప్రాయపడుతుంది. నియోజకవర్గ, మండల స్థాయి నాయకుల్ని మచ్చిక చేసు కుంటే తప్ప క్షేత్రస్థాయి క్యాడర్ కదిలి పనిచేయడం వీలుకాదు.

నాయకత్వం ఓసీలు.. ఆశ బీసీ ఓటర్లపై

ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలో ఓసీ నాయకత్వముంది.పటాన్చెరులో మాత్రమే బీసీ నాయకుడు ఇంచార్జీగా ఉన్నారు. నీలం మధు మాత్రం బీసీ ఓటర్లపై ఆశలు పెట్టుకున్నారు. ఓసీ నాయకత్వాన్ని మచ్చిక చేసుకుని ముందుకు వెళ్లకపోతే బీసీ ఓటర్లను కాంగ్రెస్ వైపు తిప్పడం వీలుకాదు. పూర్తిగా ఓసీల వెంట తిరిగితే బీసీ ఓటర్లు సహకరిస్తారో లేదో అన్నది మిమాంశగా మిగిలుతుంది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉన్నారు. అందుకే నీలం మధుకు ఎంపీ టికెట్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఓసీ నాయకుల్ని బీసీ ఓటర్లను సమన్వయం చేస్తూ ముందుకు పోతే తప్ప నీలం మధు అనుకున్న లక్ష్యం చేరడం కష్టమనే చెప్పాలి.

దారి దోపిడి చేసి.. ఓ వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



దారి దోపిడీలకు పాల్పడుతూ.. ఒక వ్యక్తి మరణానికి కారణమైన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మోహీనొద్దీన్, మహమ్మద్ ఇసాక్, మహమ్మద్ కైఫ్, అర్జున్ గౌతం, ఫయాజ్ ఖాన్, సైఫ్ ఖాన్‌లు ఈనెల 2న ఉదయం 11:00 గంటలకు రుద్రారం గ్రామము నుంచి బొలెరో వాహనంలో సిమెంట్ పలకలు వేసుకొని చిమ్నాపూర్ గ్రామంలో ఖాళీ చేశారు. అక్కడి నుంచి మల్లేపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ సాయంత్రం వరకు పనిచేసుకొని తిరిగి రుద్రారం గ్రామానికి వెళ్తూ.. సాయంత్రం 7:00 గంటల సమయంలో మార్గమధ్యలో కంది గ్రామశివారులో గల జాంజా దాబా దగ్గర ఎన్‌హెచ్-65 పక్కన సైఫ్‌ఖాన్ మామ అయిన కపిల్ ఖాన్ సిమెంట్ పలకల షాప్ దగ్గర భోజనం చేశారు. అనంతరం అక్కడినుంచి రాత్రి అందాద 9:00 గంటల సమయంలో సైఫ్‌ఖాన్, అర్జున్ గౌతవ్‌లు బైక్‌పై వస్తామనడంతో.. మిగిలిన మోహినొద్దీన్, ఇసాక్, కైఫ్‌లు జాంజాం దాబా సమీపంలో సంగారెడ్డి వైపు నుంచి పటాన్చెరు వైపు వెళ్లుతున్న ఒక ఆటోలో ఎక్కారు. అందులో రుద్రారం వెళ్తుండగా.. మార్గమధ్యలో ఐఐటి కంది దాటిన తర్వత ఆటో డ్రైవర్ అతనితో పాటు ఆటోలో వెనుక కూర్చున్న మరో వ్యక్తి ఇసాక్ మెడకు కత్తి పెట్టి భయపెట్టారు. బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు, సెల్‌ఫోన్‌లు గుంజుకున్నారు. మొహినొద్దీన్‌ను ఆటో డ్రైవర్, వెనుకాల కూర్చున్న వ్యక్తి కైఫ్‌ను నడుస్తున్న ఆటో నుంచి రోడ్డుపైకి నెట్టేశారు. కాగా ఇసాక్ ఆటోలో నుంచి తప్పించుకొని దూకేశాడు. ఆటో డ్రైవర్‌తో పాటు తనతో వచ్చిన మరొక వ్యక్తి అక్కడి నుంచి ఆటోలో పటాన్‌చెరు వైపు పారిపోయారు. మొహినొద్దీన్, కైఫ్‌లకు బలమైన రక్త గాయాలు కాగా.. ఇసాక్, సైఫ్ ఖాన్, అర్జున్ గౌతంలు కలిసి క్షతగాత్రులను ఆటోలో ఆసుపత్రికి తరలించారు. అయితే మొహినొద్దీన్ అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కైఫ్‌కు బలమైన గాయాలు కావడంతో బాలాజీ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని మూడు టీంలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్పీ చెప్పారు. ఈ క్రమంలో శుక్రవారం రోజున 12:20 సమయంలో మామిడిపల్లి చౌరస్తాలో ఎన్.హెచ్-65 పైన సంగారెడ్డి రూరల్ సిఐ అశోక్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టగా.. పోలీసులను చూసి ఒక ఆటో డ్రైవర్ తన ఆటో మలుపుకొని పారిపోయే ప్రయత్నం చేశాడు. దాంతో వారిని ఆటోను పక్కన నిలిపి, అతనితో పాటు ఉన్న వ్యక్తిని మరియు ఆటోను తనిఖీ చేయగా.. వారి వద్ద నుంచి రెండు కత్తులు, ఆటో డిక్కీలో రెండు సెల్ ఫోన్‌లు లభించాయి. ఇస్మాయిల్ జేబులో ఒక ఒప్పో ఫోన్ లభించింది. వాటి గురించి విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కాగా కేసును త్వరితగతిన ఛేదించిన సంగారెడ్డి రూరల్ పోలీసు, సిసియస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ ప్రెస్ మీట్‌లో అడిషనల్ ఎస్పీ సంజీవరావు, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి రూరల్ సీఐ అశోక్ ఉన్నారు.



ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సీసీ హనువంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ ,తోర్నాల , సీతారాం పల్లి, పుల్లూరు, చింతమడక, మాచాపూర్, చిన్న గుండవెల్లి, గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 16తేమశాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ, 2,203. బి గ్రేడ్ ధాన్యానికి రూ,2183 మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రేమ్ సాయి, పంచాయతీ కార్యదర్శి జీవన్ రెడ్డి, వివో లీడర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సదాశివపేట

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో దోహదం చేసిన జగ్జీవన్ రామ్‌ను ఎప్పటికీ మర్చిపోలేమని కొనియాడారు. ఆయన అడుగు జాడలో నడిచి, బడుగు బలహీన వర్గాలకు మరియు ఆర్థికంగా చదివుకొలేని స్థితిలో వున్న వారికి తమకు తోచిన సాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏల్లేశ, శ్రీనివాస్, అరవిందరావు,అరుణ్, నరేష్, సుభాష్, రాజు, సురేందర్, సత్యానందం, దివాకర్, నర్సింహులు, విష్ణు, కాంతారావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీదే విజయం

- రామ-లక్ష్మణులుగా ఉంటాం
- డబుల్ షూటర్లుగా పనిచేస్తాం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-రామచంద్రాపురం



అందరం కలిసి సమిష్టిగా ముందుకెళ్తే.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి జన జాతర సభా సన్నాహక సమావేశం ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపి అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ.. గతంలో చోటు చేసుకున్న ఘటనలను మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎంఆర్ కార్యకర్తలు కలిసి సహకరించాలని కోరారు. నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన అన్న లాంటివాడని ఇకపై తాము రామ, లక్ష్మణుల వలె కలిసివుండి, కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇకపై పార్టీలో డబుల్ షూటర్లుగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి, ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరినీ కలుపుకొని పోవాలని సూచిం చారు. ఎదుటి పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ముఖ్య నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన జాతర సభకు మెదక్ పార్లమెంటు పరిధి నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

లక్షన్నర మెజారిటీ తీసుకొస్తాం : కాటా శ్రీనివాస్ గౌడ్

ఇక ఇద్దరం కలిసాం.. మెదక్ ఎంపీ ఎన్నికల్లో పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లక్షన్నర ఓట్ల మెజారిటీ లక్ష్యంగా కృషి చేస్తానని ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి నీలం మధు అన్న గెలుపు కోసమే పాటుపడాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గతంలో జరిగిన ఘటనలను తాము ఎప్పుడో మరిచిపోయామని, కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారన్నారు. తమ ఇద్దరి మధ్య గొడవలు పెట్టిన వ్యక్తి ఇటీవలే జైలు నుంచి విడుదల అయ్యాన్నారు. మళ్లీ ఏదో రకంగా నష్టం కలిగించే ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి మెదక్ పార్లమెంట్కు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిన నీలం మధును గెలిపించుకోని, మిగతా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మెదక్ ఎంపీ అభ్యర్థికి కచ్చితంగా లక్షన్నర మెజార్టీ వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్చెరు పార్లమెంట్ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, నియోజకవర్గస్థాయి నాయకులు, పార్టీ మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

భారీ జనం తరలింపుకు అంతా సిద్ధం...

తుక్కుగూడ సభ తరలింపుకు కమిటీలు..

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు పటాన్చెరు నియోజకవర్గ నుంచి 30 వేల మందిని తరలించేందుకు అంత సిద్ధం చేశారు. ఇందుకుగాను సభకు తరలించేందుకు ప్రత్యేకంగా కమిటీలను కూడా వేశారు. పదిమందితో కలిసి ఒక వింగును సైతం ఏర్పాటు చేశారు. ఫుడ్, అబ్జర్వేషన్, ట్రాఫిక్ తదితరుల కమిటీలు సభకు తీసుకు వెళ్లినప్పటి నుండి తిరిగి చేర్చేంతవరకు నిమగ్నం అయ్యాయి. ముఖ్య నాయకులకు కేటాయించిన విధంగా కార్యకర్తలను సభకు తరలిస్తామని సన్నాక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

గీతంతో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ అవగాహన

నవతెలంగాణ-పటాన్చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో రాజమండ్రిలోని ఐసీఎస్ఈ అనుబంధ పాఠశాల ఫ్యూచర్ కిడ్స్ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఫ్యూచర్ కిడ్స్ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉన్నత విద్యకు అందిం చడం, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా ఈ అవగాహన కుదిరిందన్నారు. తన సమక్షంలో జరిగిన ఈ అవగాహనా ఒప్పందంపై గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్, ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల ముఖ్య కార్యనిర్వహణాధి కారి ఏలేటి రుద్రశ్రీ మహస్వి సంతకాలు చేసినట్టు తెలియజేశారు. క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలకు ఫ్యూచర్ కిడ్స్ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దడంలో పేరు గాంచిందన్నారు. గీతమ్‌తో ఈ సహకారం, విద్యార్థులు ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు సాఫీగా మారేలా చేస్తుందని తెలిపారు. ఫ్యూచర్ కిడ్స్ లోని త్రిభాషా పద్ధతికి, గీతం ఆంగ్ల మా ధ్యమ బోధన తోడై ప్రపంచ అవసరాలను అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని వీసీ అభిలషించారు. ఫ్యూచర్ కిడ్స్ అత్యుత్తము ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గీతం వర్సిటీలోని పలు కోర్సులు, విభాగాలలో అందిస్తున్న ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండు సంస్థల అనువర్తిత అభ్యాసం గీతమ్ కి మారే విద్యార్థులకు విద్యా ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని, అభ్యాస శైలీలలో గణనీయమైన సర్దుబాట్ల అవసరాన్ని తొలగిస్తుందని డాక్టర్ దయానంద తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ కిడ్స్ ప్రిన్సిపాల్ శేష గిరిధర్, అకడమిక్ హెడ్ హర్షిణి, గీతం విశాఖపట్నం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ వై గౌతమరావు, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిర్మలరావు తదితరులు పాల్గొన్నట్టు ఆయన వివరించారు.

గీతం లో రక్తదాన శిబిరం..

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఎన్టీఆర్ రక్త నిధి సౌజన్యంతో, రక్తదానాన్ని ప్రోత్సహించడం, క్లిష్టమైన పరిస్థితులలో ప్రాణాన్ని కాపాడడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 61 యూనిట్ల రక్తాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది దానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కొందరు విద్యార్థులు స్వచ్ఛందంగా సహాయకులుగా పనిచేసి, కీలక పాత్ర పోషించారు. రక్తదానం చేసిన వారికి పళ్లరసం, బిస్కెట్లను అందించారు.విద్యార్థుల నిస్వార్థ సహకారానికి ప్రశంసా పూర్వక ధృవీకరణ పత్రాలను ఎన్టీఆర్ రక్తనిధి కేంద్రం వారు అందజేసి, సమాజానికి వారు చేసిన సేవలను అభినందించారు.



సత్యాగ్రహ దీక్షకు తరలిన నాయకులు

నవతెలంగాణ-మర్కుక్

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రశ్నిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం తెలంగాణ రైతు సత్యాగ్రహ దీక్ష శుక్రవారం చేపట్టారు .ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అద్వర్యంలో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాడురి మహేష్ గౌడ్, కిసాన్ మోర్చ అధ్యక్షులు పాండు సింగ్, రాజేందర్ సింగ్, ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి,రమేష్ గుప్త, సత్యం, కిశోర్‌రెడ్డి, మహేందర్, సంజీవ్ రెడ్డి, బాలకృష్ణ, విక్కీ, సాయినాథ్, కొండల్, ప్రవీణ్, సాకేత్,తదితరులున్నారు.

జిన్నారం యువకుడికి గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రానికి చెందిన ఏర్పుల శ్రీనివాస్‌కు యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ గౌరవ డాక్టర్ డిగ్రీని ప్రదానం చేసింది. సామాజిక సేవా రంగంలో ప్రభావవంతమైన పాత్రను నిర్వహించిన శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్ రావడంతో పలువురు అభినందించారు. హైదరా బాదు సారస్వత పరిషత్‌లో హార్వర్డ్ ఇంటర్నేషనల్ మెడ్వర్ సిటీయూనివర్సల్ థియోలాజికల్ లాజికల్ ఓపెన్ యూనివర్సిటీ సౌజన్యంతో గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం ఆనందంగా ఉందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కుందవరం, డాక్టర్ విజయ్ భాస్కర్‌రావు, డాక్టర్ నటరాజ్, మయూరి అధినేత డాక్టర్ మయూరి రాధా, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధినేత డాక్టర్ బింగి నరేందర్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఎల్ఆర్ జాతీయస్థాయి అవార్డులు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ పాఠశాల విద్యార్థులకు సివి రామన్ యంగ్ జూనియర్స్ పోటీల్లో జాతీయస్థాయి అవార్డులు లభించినట్లు ఆ పాఠశాల చైర్మెన్ లక్ష్మారెడ్డి తెలిపారు. పాఠశాలలో వివిధ తరగతుల్లో విద్యను అభ్యసిస్తున్న ఆరాధ్య, ఇసాముద్దీన్, కార్తికేయ, రూపేష్, నదియా లకు జాతీయస్థాయిలో అవార్డులు లభించి నట్టు తెలిపారు. ఐఆర్‌టీసీ సంస్థ వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు హాజరై జాతీయస్థాయి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కవితారెడ్డి, అధ్యాపక బృందం.. అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

రేపు జహీరాబాద్‌కు కేటీఆర్ రాక..

నవతెలంగాణ-జహీరాబాద్

పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా మాజీ మంత్రి కీర్తిశేషులు ఫరీదోద్దీన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ హాజరవుతున్నట్టు టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ తెలిపారు. ఈ ఇఫ్తార్ విందుకు జిల్లాలోని ప్రముఖులు, మాజీమంత్రి ఫరిదోద్దీన్ అభిమానులు, శ్రేయోభిలాషులతోపాటు నియోజకవర్గంలోని శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై.. విందును ఆస్వాదించి ఫరిదోద్దీన్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు జహీరాబాద్‌లో బీఆర్ఎస్ సమావేశం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అధ్యక్షతన జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సమావేశాన్ని నేడు(శనివారం) ఉదయం 11 గంటలకు పీవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, శాసనసభ మాజీ స్పీకర్, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు. సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, రాష్ట్ర మాజీ టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం, విశిష్ట అతిథులుగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, అందోల్ చంటి క్రాంతి కిరణ్, గంప గోవర్దన్, హన్మంత్ షిండే, జాజాల సురేందర్ , హాజరవుతున్నారని ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి

నవతెలంగాణ-కల్హేర్



ఇంద్రనగర్ వద్ద గురువారం రాత్రి ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన విద్యార్థి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కాటిపాపల సాయిలు, వడ్డెర సాయిలు గురువారం రోజున తమ బంధువుల ఇంటి వద్ద పెళ్లి పనుల నిమిత్తమై కల్హేర్ గ్రామానికి వెళ్లి.. విభూతి సాయిలుతో కలిసి ముగ్గురు తిరిగి స్వగృహానికి బయల్దేరారు. ఈ క్రమంలో ఇంద్రానగర్ వద్ద ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో కాటిపాపల సాయిలు (36), వడ్డెర సాయిలు(14) అక్కడికక్కడే మృతి చెందారు. విభూతి సాయిలు(16) అనే విద్యార్థి తీవ్రంగా గాయపడగా నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. కాగా ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకటేశం తెలిపారు.



ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు, కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడం లేదన్నారు. చదువుకున్న యువతకు తగిన ఉపాధి లభించకపోవడంతో గతంలో ఎన్నడు లేనంత నిరుద్యోగ సమస్య యువతను పీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలోని ఖాళీలన్నీ భర్తీ చేయడమే కాకుండా ప్రైవేటు రంగంలో వస్తున్న ఉద్యోగవకాశాలు దళిత- బహుజనులకు కూడా పొందడానికి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. దానికోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కోశాధికారి పి .శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఆర్.సింహాచలం, నాయకులు బి.అశోక్, జగన్మోహన్, బి .కమలాకర్ రావు, దుర్గయ్య, నరేందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేయడం సరికాదు

నవతెలంగాణ-మునిపల్లి

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందనే సాకుతో బహుజన మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేయడం హేయమైన చర్య అనిసాహసం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డా.ముప్పారం ప్రకాశం అన్నారు. ఆ ముసుగులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర ఉప ప్రధానమంత్రి, భారత రాజ్యాంగ నిర్మాణ మండలి కమిటీ సభ్యులు, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ముప్పారం ప్రకాశం పూలమాలలు సమర్పించి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవించడం ఆనవాయితీగా వస్తోందన్నార. భారత రాజ్యాంగం, భారత చట్టసభల వ్యవస్థ ఏర్పడక ముందే ఈ మహనీయులు ఈ దేశ ప్రజల కోసం త్యాగాలు చేశారని.. వారిని ఎన్నికల పరిధిలోకి ఎలా తీసుకోస్తారని ప్రశ్నించారు. మహనీయుల త్యాగాలను భావితరాలకు అందించాలి కానీ.. వారి స్ఫూర్తికి భంగం కల్గించొద్దన్నారు. అలాంటి చర్యలకు పాటుపడితే సాహసం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాహసం నాయకులు టి.రమేష్ దయాకర్, కిరణ్ కుమార్, జైపాల్, చంద్రయ్య రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు తప్పక నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కల్హేర్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనంపై ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే వెళ్లాల న్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. నిర్లక్ష్యంతో, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తమ గురించి, తమ కుటుంబం గురించి ఆలోచించి జాగ్రత్తగా, నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలన్నారు. లేనిపక్షంలో చట్టపరంగా శిక్షార్హులవుతారని.. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు














నవతెలంగాణ-సంగారెడ్డి

భారత మాజీ ఉప ప్రధాని కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ వేడుకల్లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. కాగా జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ (స్థానిక సంస్థలు) పూలమాలలు వేసి నివాళ్ల ర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖాధికారి టి.అఖిలేష్ రెడ్డి, విద్యుత్ అధికారి మాధవ్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ కార్పొరేషన్ రామాచారి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి ,నరహరి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి.నర్సింలు, కసిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాదుల పాలనలో దుర్మార్గమైన దారుణమైన కులవ్యవస్థ పెరిగిపోతోందన్నారు. రాజ్యాంగ హక్కులు కాల రాస్తున్నారన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకువస్తే నేటి పాలకులు నాలుగు లేబర్ కోడ్‌లు పెట్టి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టుపెడుతున్నార న్నారు. కులవ్యవస్థకు వ్యతిరే కంగా పోరాటం చెయ్యడమే వారికి వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ హక్కుల సాధన కోసం పోరాడాలని, సామాజిక న్యాయం దెబ్బతీసే మతోన్మాద విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి.అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మందారి శివకుమార్, యువ న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, దాసు, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, దత్తు, ఎన్.మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు శ్రీనివాస్, బాల్రాజ్, హనుమంతరావు, అశోక్, గోపాల్, అరుణ్ కుమార్, మహేష్ కుమార్, యాదగిరి, బాలకృష్ణ, దుర్గయ్య, రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి బహుజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జి. మల్లయ్య, మణయ్య, కుమ్మరి సాయిలు, వెంకట హరి హరకిషన్, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర, ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, రాజు మరుకుంది ఉన్నారు.

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూపాజీ అనంత కిషన్, జార్జ్, కూన సంతోష్, రాజు, సునీల్, శ్రీహరి, అరుణ్ కుమార్ ఉన్నారు.

సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువ జన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుదుర్గాప్రసాద్, అంబేద్కర్ సేవా సమితి జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సీనియర్ దళిత నాయకులు నాగయ్య, యాదగిరి, రామా రా వు,విద్యాసాగర్, అనిల్ టీచర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్, పస్తాపూర్ గ్రామం రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని డాక్టర్.బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్ధం.ఉజ్వల్‌లు పూలమా లలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో భారతావనికి విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోహీర్ జెడ్పీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ ఎకులు భాస్కర్, మాజీ కౌన్సిలర్ శేఖర్, నవీన్, నాగిరెడ్డి, నర్సింహాయాదవ్, నతనేయల్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమర యోధులు, దళిత తొలి ఉప ప్రధాని అని కొనియాడారు. దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకన్నారు. ఈ కార్య క్రమంలో న్యాలకల్ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, పార్టీ జహీ రాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, మచెందర్, ఎస్సి సెల్ నియో జకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ సర్పంచ్ స్వామిదాస్, ఎస్సి సెల్ పట్టణాధ్యక్షులు శివప్ప,అశోక్ రెడ్డి, బాలరాజ్, శివరాజ్, అరుంధతి సంఘం రాజేందర్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామంతో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు అఫ్జల్, వెంకటేష్, రుద్రారం శంకర్, అంతిరెడ్డి, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భేల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజా, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు టౌన్‌షిప్లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు సీనియర్ అధికారులు, యూనియన్స్ మరియు అసోసియేషన్‌ల ప్రతినిధులు, వేడుకల కమిటీ మరియు ఇతర ఉద్యోగులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా నాయకుడిని స్మరించుకుంటూ నివార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం మల్లేష్, రవి, కావలి శ్రీరాములు, ఎల్మర్తి మల్లేష్, మంగలి మణయ్య, చాకలి నర్సింహా, బేగరి నర్సింహా, బంటు నర్సింహా, మల్లికార్జున్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేటలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగుల బీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్‌ను ఏర్పాటుచేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనువాద మతోన్మాద పాల కులు ఆ నిధులను కాజేస్తున్నా రన్నారు. కులవ్యవస్థకు వ్యతిరే కంగా పోరాటం చేయడమే డాక్టర్ జగ్జీవన్ రామ్‌కిచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి టి.మల్లేశం, మండల కార్యదర్శి మహేష్, నాయకులు సురేష్, నాగరాజు, రాజేష్, శ్రీకాంత్, అనిల్, శ్రీకాంత్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అంబెద్కర్ యువజన సంఘం మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి, గోపులారం ఎంపీటీసీ సభ్యుడు బుర్కల పాండు మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం, కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, నర్సింలు, జనార్దన్,రాజు, నాగేష్, కిష్టయ్య, బాలరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్ఎస్ నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఓ మొక్కను బహుమతిగా అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, వీరారెడ్డి,వాసు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారం కు చెందిన టిఆర్ఎస్ శ్రేణులు మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేయించి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మంద రమేష్, గోకర్ శ్రీధర్ గౌడ్ బ్రహ్మేందర్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, గోపగౌని శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, నీలం మోహన్, వెంకట్ రెడ్డి బృందం పాల్గొన్నారు.




జనంలోనే ఉంటా.. సేవకుడిలా పనిచేస్తా

- మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

నవతెలంగాణ-పటాన్‌చెరు



నిత్యం జనంలోనే ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని చైతన్య నగర్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి నీలం పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే సమానత్వం చూపే పార్టీ అని పేర్కొన్నారు. నాడు ఇందిరా గాంధీ నుంచి మొదలు పెద్దలు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ లాంటి మహోన్నతులకు కాంగ్రెస్ గొప్ప అవ కాశాలు ఇచ్చి ఆదరించిందన్నారు. అందరికీ న్యా యం చేయగలిగే పార్టీ ఒకటి ఉందంటే.. అది కాంగ్రెస్ అని అన్నారు. ఈ ప్రాంతం నుంచి గెలిచి ప్రధాని అయిన ఇందిరాగాంధీ ఇక్కడి ప్రజ ల కోసం అభివృద్ధి, సంక్షేమం ఎంతగానో కోసం కృషి చేశారన్నారు. ఇందులో భాగంగానే పటాన్ చెరు ప్రాంతంలో అనేక ఫ్యాక్టరీలు, కంపెనీలు తీసుకవచ్చి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎంతో నమ్మకంతో తనకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చిందని, తన గెలుపునకు కృషి చేస్తే అందరికీ రుణపడి ఉంటానన్నారు. అలాగే కులాలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని కూడా హామీ ఇచ్చారు. కార్యక్రమానికి నాయకులు సమ స్యలు దృష్టికి తీసుకురాగా వాటన్నింటినీ పరిష్కరి ంచేందుకు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,శంకర్, రఘు, యాదయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలానికి చెందిన ఆశా వర్కర్లకు వృత్తి నైపుణ్య శిక్షణలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు ఆశా వర్కర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ మేరకు జిన్నారం మండల ఆశా వర్కర్లు గత ఐదు రోజులుగా పటాన్‌చెరు పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేపట్టిన హెచ్ బిఎన్‌సి, హెచ్‌బివైసి శిక్షణకు హాజరై హోమ్ బేస్డ్ న్యూ బర్న్ కేర్, హోం బేస్డ్ కేర్ ఫర్ యంగ్ చిల్డ్రన్ కార్యక్రమాలపై ప్రత్యేక మెలుకువలు ఐదు రోజుల పాటు శిక్షణలో అవగతం చేసుకున్నారు. విజయవంతంగా శిక్షణ పూర్తయిన వారికి అధికారులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఆశా వర్కర్లు నాగమణి, నజీమా, బృందం పాల్గొన్నారు.



BEFORE THE DISTRICT CONSUMER FORUM: MEDAK AT SANGAREDDY.

E.A.No. 23 , 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33 of 2023 & E.P.No 24, 06 of 2024

C.C.NOS. 56 to 69 OF 2022

Between:

1. M. Somi Reddy Complainant in E A.No. 23/2023 in C.C. No. 56/2022
2. G. Hari Karshna, complaiant in E.A.No. 24/2023 in C.C. No. 57/2022,
3. J. Sadanandam, complainant in E.A.No. 25/2023 in C.C. No. 58/2022,
4. M. Sri Devi, complainant in E.A.No. 26/2023 in C.C. No. 59/2022,
5. M. Bikshaapathi, complainant in E.A.No.06/2024 in C.C. No. 60/2022,
6. C. Veeraiah, complainant in E.A. No.27/2023 in C.C. No. 61/2022,
7. T. Surender Goud, complainant in E. A. No.28/2023 in C.C. No. 62/2022,
8. A. Bhagya Rao, complainant in E.A.No.29/2023 in C.C. No. 63/2022,
9. A. Veeresham, complainant in E.A. No.30/2023 in C.C. No. 64/2022,
10. M. Srinivas Chary, complainant in E.A.No. 31/2023 in C.C. No. 65/2022,
11. S. Shankar Rao. Complainant in E.A.No.32/2023 in C.C. No. 66/2022,
12. U. Ramesh, complainant in E.A. No.33/2023 in C.C. No. 69/2022,

...Complainants.

AND

M/S Vijay Laxmi Chit Funds, Hyderabad Pvt. Ltd. & others.

...Respondents.

To,

1. The Manager, M/S Vijaya Laxmi Chit Funds,
2. The Managing Director, Vijaya Laxmi Chit Funds,
3. MunurSiddanna S/O Sanganna, Managing Director, Vijay Laxmi Chit Funds R/O Edulapally Jharasangam Mandal, Sanga-reddy Distirct.

WHEREAS the complainants filed the above complaints against you and the same were allowed on 02-07-2023. In pursuance of the same, the complainants have field the above E.As. The same are posted to 6-5-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. eder in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //

N. CHANDRASHEKAR RAO,
Advocate,
Sangareddy.
Cell : 8639148093.

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY

E.P. No. 91 OF 2023
In
ARB. No. 72/2022
(On the file of the M.V. Sabu, Sole Arbitrator)

Between:

M/s Muthoot Money Ltd.
...Decree Holder

AND

Mohammad Ahmed and others
...Judgment Debtors

NOTICE

To,
Mirza Waheb Baig S/o Raza Baigmirza, R/o H. No. 6-871 near Sri Krishna Talent School, Bank Colony, Sangareddy Town and District-502001..
...Judgment Debtors No.3

Take notice that the decree holder filed the above EP No 91 of 2023 for recovery of amount against judgment debtors including you and the above case stands posted on 18-04-2024 at 10.30 AM for your appearance either in person or through counsel before IV Additional district Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //

Sd/-
R. VENKATESHAM,
Office H.No. 5-47, Bhanoor, Patancheru Mdl, Sangareddy Dist
Mobile No. 9948906063

రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిజాంపెట్



మండల కేంద్రంలో శుక్రవారం నూతన బస్టాండ్ ఆవరణలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవ్ , చంద్రయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు అలంపూర్, అదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. ఇందులో బాగుంగానే శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా రామాయంపేట చేరుకుంటుందన్నారు. ఈ యాత్రకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాలు, నాయకులు విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మాట బాబు, తమ్మలి రమేష్, గరుగుల శ్రీనివాస్, బ్యాగరి రాజు, ఎరుకల రమేష్, కొమ్మట స్వామి, గరుగుల అశోక్, ప్రశాంత్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



భారత స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్త, భారత పార్లమెంట్ లో ఉత్తమ పార్లమెంటు సభ్యుడిగా పేరు పొందిన మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తా, మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ వైస్ ఎంపీపీ దుంబాల శంకర్, మాజీ ఎంపిటిసి శ్రీకాంత్, నాయకులు సంజీవులు, కిరణ్, సన్నీ, సాయిబాబు, అశోక్, నరేష్, సంపత్, రాజు, రమేష్, నవీన్, ఇసాక్, స్వామి, జయరాజ్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఉన్నతమైన చదువు, ఆశయాలతోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, డిఎస్‌డిఓ విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ సంబంధిత ఎస్సీ సంక్షేమ శాఖ పాఠశాలల సంక్షేమ అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల కేంద్రంలో నేషనల్ హైవే 44 ప్రక్కన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇందులో దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసాయిపేట్ యాదగిరి మాదిగతోపాటు తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాం గౌడ్ మరి కొంతమంది దళిత నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించారు. చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన బాటలో మనమంతా నడవాలని సూచించారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

నవతెలంగాణ-టేక్మాల్



మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ఎంపీపీ చింత స్వప్న రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవన్‌లో డాక్టర్ బాబు జగ్జీవ జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చింత స్వప్న బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం భారత దేశ స్వరాజ్యం కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. మహనీయులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈవో కమలాబాయి అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు శేషు, యువజన సంఘం సభ్యులు తుడుం యాదగిరి, బోబ్బిడి సుధాకర్, చింతా రవి, శేఖర్ అనీల్ ఆశయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని గుండాల కార్యక్రమానికి చెన్న బసవ ప్రభు మహాస్వామి

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్న దేవాలయ ఆధ్వర్యంలో మల్లన్న జాతర చివరి వారం సందర్భంగా ఈనెల 7, 8 తేదీలలో నిర్వహించే అగ్నిగుండాల మహెూత్సవానికి ముఖ్య అతిథిగా అలంపల్లి, వికారాబాద్ జిల్లా , కేంపిన మఠాధీశ్వరులు శ్రీమన్నిరంజన ప్రణవ స్వరూప డా. శ్రీ చెన్న బసవప్రభు మహాస్వామి హాజరవుతారని ఆలయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.

పంచాయతీ కార్మికురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ పంచాయతీ కార్మికురాలు బోయిని స్వరూప అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందింది. శుక్రవారం మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసి చేయూత అందించారు. సంఘం నాయకులు బోనగిరి లక్ష్మన్, కొంకటి అశోక్, కార్మికుల బాబు, శివ కుమార్, సుమన్, శ్రీను పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొమ్మూరి

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అతి పవిత్రంగా రంజాన్ పండుగను చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల ఐలయ్య, కొమ్ము రవి, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాచకొండ ఉప్పలయ్య, తాజ్ మహమ్మద్, ఆరిఫ్, మనోహర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

అగ్నిగుండాల ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ బాలాజీ

నవతెలంగాణ-కొమురవెల్లి



మల్లన్న జాతర ఆఖరి వారానికి నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ ఈవో బాలాజీ శర్మ, స్థానిక ఎస్ ఐ నాగరాజులు పర్యవేక్షించారు. శుక్రవారం ఆలయ సిబ్బందితో కలిసి తోట బావి ప్రాంగణంలో నిర్వహించే అగ్ని గుండాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. భక్తులు అగ్నిగుండాలను భక్తిశ్రద్ధలతో తొక్కేందుకు క్యూలైన్ల ఏర్పాటుతోపాటు తాగునీరు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ డిఈ రాజేశ్వర్, ఏఈ సతీష్ సిబ్బంది తదితరులు ఉన్నారు

ఆత్మహత్య చేసుకుని యువకుడు మృతి

నవతెలంగాణ-మర్కుక్



ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మర్కుక్‌లో చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి కథనం ప్రకారం మర్కుక్ గ్రామానికి చెందిన ముక్కిరి అనిల్ (26) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. ఇటీవల అర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసయ్యాడు. మృతుడు గురువారం మర్కుక్ గ్రామానికి చెందిన అయ్యన్నగారి మహేశ్‌కు ఫోన్ చేసి మీ పోలం వద్ద మందు తాగుదామని రెండు బీర్లు తీసుకునిరా అని చెప్పగా మహేష్ పోలం వద్దకు వెళ్లాడు. మహేశ్ వెళ్ళే సరికి పోలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నాడు. ఇది గమనించిన మహేశ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. వారు వచ్చే చూసే సరికి అనిల్ మృతి చెంది ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మర్కుక్ ఎస్ఐ కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

లోక్ సభ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐడిఓసి కార్యాలయంలో పోలింగ్ కేంద్రంలో గుర్తింపు ధ్రువీకరణ ఉపయోగపడే వాల్ పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్ఎఐ) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలన్నారు. బిఎల్ఓలు అందించే ఓటర్ స్లిప్ అనేది పోలింగ్ కేంద్రాల సమాచారం తెలిపేందుకే ఉపయోగపడుతుందని, అది గుర్తింపు కార్డు కాదన్నారు. ఈ వాల్ పోస్టర్లను అన్ని పోలింగ్ కేంద్రాలలో బహిరంగ ప్రదేశాలలో అంటి పెట్టి ప్రచార నిమిత్తం ప్రజలు తెలుసుకునే విధంగా చర్యలు



తీసుకోవాలన్నారు. 12 కార్డుల్లో ఏ గుర్తింపు కార్డు ఉన్నా ఓటు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ, పంచాయతీ అధికారి ఎల్లయ్య, మత్స్యశాఖ అధికారి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

- సునీత రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని కంచర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు భారీ కేక్ తయారు ఎమ్మెల్యే సునీత రెడ్డితో కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్ పార్టీలానె కొనసాగుతానన్నారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు సునీత రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి సునీతా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సమస్య చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిముద్దీన్, నాయకులు సత్యం గౌడ్ ,షేక్ హుస్సేన్, పంబల్ల బిక్షపతి, నాగేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కౌడిపల్లి



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. శుక్రవారం కుమ్మరి సంఘం నర్సాపూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి గంగయ్య ఆధ్వర్యంలో సంఘ నాయకులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మహమ్మద్ నగర్ గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాజకీయంలో అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రిగా పనిచేశారన్నారు. తునికి నల్ల పోచమ్మ కృషితో సునీత లక్ష్మారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చిన్న శ్రీనివాస్, మల్లేశం, బిక్షపతి, శ్రీనివాస్, గట్టయ్య, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ -వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాసాయిపేట మండల బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డితో పాటు మరికొంతమంది కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

ధనం, దయా గుణం ఉన్న వ్యక్తి వెంకట్‌రాంరెడ్డి

- ఎంపీగా గెలిపిస్తే
- మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-చిన్న శంకంపేట



ధనం దానం దయాగుణం ఉన్న వ్యక్తి మాజీ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరారు. మండల కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన తర్వాతనే ప్రజలను ఓట్లు అడగాలన్నారు. గెలిచినా ఓడినా ప్రజలతో మమేకమై పనిచేస్తానన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలతో అనుబంధం ఉన్నదన్నారు. తనను మెదక్ ఎంపీగా గెలిపిస్తే సొంత డబ్బులు 100 కోట్లు వెచ్చించి ప్రతి నియోజకవర్గానికి ఒక కళ్యాణ మండపాన్ని నిర్మించి కార్యకర్తలకు ప్రజలకు ఒక్క రూపాయికే అందజేస్తానని తెలియజేశారు. చదువుకున్న విద్యార్థులకు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ప్రతి నియోజకవర్గంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఏకే గంగాధర్ రావు, తిరుపతి రెడ్డి. దేవేందర్ రెడ్డి, జెడ్పిటిసి మాధవి రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ రాధిక కుమార్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు ప్రజలు.పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

- కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావ్

నవతెలంగాణ-మెదక్



స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రాం ఆశయ సాధనకు కృషి చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావ్ లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 27 ఏండ్లకే ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని గుర్తుచేశారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని తెలిపారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడని గుర్తుచేశారు. అదేవిధంగా భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించారన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. మరీ ముఖ్యంగా 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నట్లు తెలిపారు. ఫలితంగానే బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రావ్, మాజీ కౌన్సిలర్‌లు తిమ్మన్నగారి అనిల్ కుమార్, గోదల జ్యోతిక్రిష్ణ, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మందుగుల గంగాధర్, బొజ్జ పవన్, బోయిని కిష్టయ్య జిలకరి రాజలింగం, గూడూరి క్రిష్ణ, దాయర రవి, రమేశ్, ఇస్మాయిల్, హఫీజ్ మోల్సాబ్, రమేశ్, దయాసాగర్, మనోజ్ కుమార్, హరిత, ఎంఆర్పిఎస్ నాయకులు బాల్ రాజ్, పోచేందర్, ప్రవీణ్, దేవులా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహ్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మండల పరిధిలో మంగళపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి మంగళపర్తి గ్రామానికి చెందిన మంగలి భీమయ్య (46) గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ భారాన్ని మోయలేక ఇబ్బందులు పడేవాడు. కుటుంబ సభ్యులతో కలహాలు జరుగుతుండేవి. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై వ్యవసాయ పొలం వద్ద ఓ చెట్టుకు భీమయ్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తగిలించినట్లు ఎస్ఐ నవత గౌడ్ తెలిపారు.

జగ్జీవన్ రామ్ వల్లే హక్కులకు చట్టరూపం

నవతెలంగాణ-మనోహరాబాద్



తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ దళిత సంఘాల నాయకులు, మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో కృషి చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం ఆయన ద్వారా పొందిన మేలు మర్చిపోలేనిదన్నారు. అతి చిన్న వయసులోని ఎమ్మెల్యేగా మంత్రిగా 50 ఏండ్ల గొప్ప పార్లమెంటరీగా 30 ఏళ్ల కేంద్రమంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తూ ఓటమెరుగని మహానేతగా ప్రపంచ రికార్డు పొందిన వ్యక్తి హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరసింహ రావు, జనరల్ సెక్రెటరీ గజ్జల కృష్ణ, వివిధ దళిత సంఘాల నాయకులు బుడ్డా భాగ్యరాజ్, చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, సర్గల రాములు, కాల కంటి సత్యనారాయణ, ప్రకాష్ పాస్టర్, మహమ్మద్ అప్సర్, మహేష్ యాదవ్, రవి ముదిరాజ్, బాయికాడి ఆంజనేయులు,రమేష్, పల్లెపాటి మాధవి, ఢిల్లీ పుష్ప, వివిధ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి జనజాతర సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించ తలపెట్టిన జన జాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు కోరారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సువాసి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ 117వ జయంతి

- కులనిర్మూలన యోధుడు జగ్జీవన్ రామ్
- జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

నవతెలంగాణ-నిజాంపేట్



భారత స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ ఉప ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని నూతన బస్టాప్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నిమ్నకులాల వర్గాలకు అనేక సేవలు అందించాడన్నారు. జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు, ఆహార సమస్యలు తీర్చేందుకు ఆయన సూచించిన శాస్త్రీయ పద్ధతులు గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. కుల నిర్మూలన కోసం జరిగిన సామాజిక సంస్కరణోద్యమం కుల రహిత మత రహిత సమాజం కోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్, దుబాసి సంజీవ్ గరుగుల శ్రీనివాస్, బండారి చంద్రయ్య శ్రీనివాస్ కొమ్మాట, స్వామి, బ్యాగరి రాజు, ఆశీర్వాదం, కే ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వ మానవ సౌభ్రాతృత్వమే కేసీఆర్ లక్ష్యం

- ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

నవతెలంగాణ -గజ్వేల్



విశ్వ మానవ సౌభ్రాతృత్వమే కేసీఆర్ లక్ష్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని గజ్వేల్‌లోని మదీనా మజీద్‌లో జరిగిన ఇఫ్తార్ వేడుకల్లో ఎంపీ అభ్యర్థి, పి వెంకట్రామరెడ్డి, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ ఔన్నత్యమన్నారు. అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే శాంతి, సౌభ్రాతృత్వాలు సిద్ధిస్తాయన్నారు. కేసీఆర్ 9ఏళ్ల పాలనలో శాంతి సామరస్యం వెల్లి విరిసిందన్నారు. అన్ని మతాల వారికి కేసీఆర్ అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వారి వెంట మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, మజీద్ చైర్మన్ యూసుఫ్, కౌన్సిలర్లు, బారసా నాయకులు, జాఫర్ ఖాన్,కోత్యాల యాదగిరి, నర్సింగ రావు, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాప్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాల గుట్టు రట్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ-వర్గల్: మండలవ్యాప్తంగా గత కొద్ది రోజులుగా వరుసగా గంజాయి పలు గ్రామాల్లో లభ్యమవుతున్న విషయం తెలిసిందే. ఈ గంజాయి హైదరాబాద్‌లోని నీతూభాయి అనే మహిళ వద్ద నుంచి తీసుకువచ్చి యువకులు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గజ్వెల్ రూరల్ సి.ఐ , గౌరారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నీతూబాయిని శుక్రవారం కస్టడీలోకి తీసుకొని విచారణ జరుపగా, తన ఫోన్ ద్వార జరిగిన లావాదేవీలను (ఫోన్ పే, గూగుల్ పే) పరిశీలించారు. నీతుబాయితో ఎవరెవరికి గంజాయి విక్రయ సంబంధాలు ఉన్నాయనే? కోణంలో విచారణ జరిపారు. గత పది సంవత్సరాలుగా ఆమె గంజాయి అమ్ముతున్నారు. తన కుటుంబసభ్యులపై శేర్ లింగంపల్లి ఎస్బీజ్ పోలీసులు పలు రకాల కేసులు నమోదు చేశారు. 18 కేసుల్లో ఆమెను ఇదివరకే అరెస్టు చేసినట్లు తెలిపారు. పీ.డీ. యాక్ట్ నమోదు చేసి సంవత్సరం పాటు జైల్లో ఉన్నారు. విచారణలో భాగంగా నీతూబాయి ఇచ్చిన సమాచారం మేరకు వర్గల్ పరిసర ప్రాంతాల్లోని యువకులను విచారిస్తామని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వెల్ రూరల్ సీఐ మహేదర్ రెడ్డి, గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు.

అణగారిన వర్గాల కోసం కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్



నవతెలంగాణ-కొమురవెల్లి

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ అని తాజా మాజీ సర్పంచ్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్ అన్నారు. రాంసాగర్‌లో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రవీందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించారని స్వాతంత్ర్య సమరయోధులు భారత ఉప ప్రధానిగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడురి దుర్గయ్య భారత్ కుమార్ ప్రకాష్, కిరణ్ ,పవన్, కిష్టయ్య, తాడురి పండు, తిప్పారం, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడిద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

మతతత్వ బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడిద్దామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో డిహెచ్ పిఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రామగళ్ల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ప్రజల వ్యక్తిగత జీవితాల నుంచి రాజకీయాల్లోనికి చొరబడడం మూలంగా, ప్రజల మధ్య తీవ్ర విభేదాలకు దారితీస్తున్నాయని, మతోన్మాద బీజేపీ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, జేరిపోతుల జనార్ధన్ , గుజ్జుల రమేశ్, మిట్టపల్లి సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు











భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా బీజేఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శిలు కె కనకరాజు, టీ శివలింగం, జిల్లా కమిటీ సభ్యులు జై నరసింహులు, ఈ. రాజు, ఎండి .లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీడిఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ....

బీడిఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ , సాడిమేల డేవిడ్, బ జిల్లా కార్యదర్శి ,మురళీకృష్ణ, రాజేష్, బీఎఫ్ టు యు జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టియు ఆధ్వర్యంలో....

పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, వెంకట రాజ్యం, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగిరెడ్డి, రమేష్, మల్లారెడ్డి, రవి, కనకా రెడ్డి, జగన్, కోట ప్రభు, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, రామచంద్రారెడ్డి, వరప్రసాద్, రామచంద్రారెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం, నరేష్, రాజిరెడ్డి, త్యాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో...

అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని సిద్దిపేట జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్ రెడ్డిలు అన్నారు. పట్టణంలోని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు సందులాపురం రాజు మాట్లాడుతూ రాజనర్సు, సంపత్ రెడ్డి ఆదేశాలతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకరాజు, మధు, ఇస్తారి, సాయి ప్రేమ్, రవి, శివ, నాగరాజు, అంజి, నర్సింలు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ ఆధ్వర్యంలో

బాపు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక బిజేఆర్ చౌరస్తాలో గల బాపు జగ్జీవన్ రామ్ విగ్రహానికి న్యూస్ (నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ)ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూస్ అధ్యక్షులు మొలుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి కర్రె స్వామి, సభ్యులు ఎస్. కనకయ్య, పి. రాజయ్య, కే మల్లేశం, కే. రవి, పి. నర్సింలు, ఎం.పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతమడక కనకయ్య, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల రవిబాబులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-రాయపోల్

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు బడుగు బలహీన వర్గాల గొంతుకగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నిలిచారని జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో, వడ్డేపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలు ఇప్పటి తరానికి కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, జర్నలిస్ట్ కనక స్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పెయింటర్ రవి, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, దళిత సంఘాల నాయకులు స్వామి, లక్ష్మణ్, గోపి, రమేష్, దాసు, మల్లేష్, కృష్ణ, బిక్షపతి, కరుణాకర్, కనకయ్య రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కొండపాక మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండపాక మండల ఏసీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్,కోఆర్డినేటర్ చిరంజీవి, మాజీ మండల అధ్యక్షులు అనంతుల సరేందర్,దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్, కొండపాక సోషల్ మీడియా మెరుగు ప్రభాస్, వెలికట్ట గ్రామ ప్రధాన కార్యదర్శి దొమ్మట మహేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కొమురవెల్లి శీను, యూత్ కాంగ్రెస్ శీను వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కొండపాకలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, అంబేడ్కర్ యువజన సంఘం, మాదిగ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. దుద్దెడ లో అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాకీ రాజు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

నవతెలంగాణ-దుబ్బాక

భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు చెక్కపల్లి రాజమల్లు, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి, బిజెపి నాయకులు అంబటి బాలేష్ గౌడ్, కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగర రవి పలువురు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దేశానికి ఆయన అందిం చిన సేవలను కొనియాడారు. కౌన్సిలర్ ఆస యాదగిరి జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు,పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం అంబేద్కర్ సంఘం, మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ రాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ దళితుల, గిరిజనుల, నిమ్నవర్గాల ప్రజలు సమానంగా అన్ని రంగాలలో పోటీ పడాలంటే రిజర్వేషన్లు ఉండాల్సిందేనని పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జేరిపోతుల కిరణ్‌కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల జాన్, నాయకులు బందెల బాలకిషన్, వేల్పుల శంకర్, వేల్పుల వెంకటస్వామి, బందెల రాజమౌళి, గూడ స్వామి, తలారి నర్సయ్య, తలారి బాబు, తలారి మహేష్, జాగిరి కుమారస్వామి, గాజుల రవీందర్, వేల్పుల లక్ష్మినారాయణ, ఎత్తి నగేష్, సుధాకర్, తలారి శంకర్‌బాబు, మంద కిష్టయ్య, మోహన్, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, జేరిపోతుల రమేష్, చెప్యాల సంపత్, మెతుకు భగవాన్‌రెడ్డి, జగ్గారెడ్డి, పిడిశెట్టి రాజయ్య, పిడిశెట్టి సంపత్, గౌరవేణి రాజయ్య, విలాసాగర్ అంజయ్య, చామంతుల రాజయ్య దానవేణి కనుకయ్య, గుండెల్లి చంద్రం, పాల్గొన్నారు.

కుల వివక్ష వల్లే జగ్జీవన్ రామ్ ప్రధాని కాలేదు

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్



నవతెలంగాణ-చేర్యాల

కుల వివక్ష వల్లే బాబు జగ్జీవన్ రామ్ ప్రధాని కాలేకపోయారని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే బాబుజి కుల వివక్షను ఎదుర్కొన్నారని, తాను చదువుకునే పాఠశాలలో నిమ్న వర్గాల విద్యార్థులకు తాగడానికి వేరే కుండ పెట్టి రెండు కుండల పద్ధతులను ఆచరిస్తే ఆనాడే వాటిని వ్యతిరేకించారని అన్నారు. అత్యంత చురుకైన విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ ను కూడా వద్దని ఆత్మాభిమానంతో చదువుకున్నాడని ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. అఖిలభారత నిమ్న వర్గాల సంఘాన్ని పెట్టి సామాజిక అసమానులతో పోరాడని, స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ ప్రధాన అనుచరుడిగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. బాబు జగ్జీవన్ రావు కి భారతరత్న ఇవ్వకపోవడం కూడా కుల వివక్ష నే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముస్త్యాల ప్రభాకర్, నాయకులు బో దాసు మల్లయ్య, ముక్క శ్రీరాములు, మల్లయ్య,ఎర్రబోస్ అశోక్, భాస్కర్,శ్రీధర్,రంజిత్ ఇప్పకాయల శోభ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం



నవతెలంగాణ-మర్కుక్

పార్లమెంటు ఎన్నికలలో మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి విజయ దుందుభి సాధించటం ఖాయమని మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీ పార్లమెంటు ఎన్నికలలో విజయం సాదిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేరదిసిన కొందరు ద్రోహులు వ్యక్తి గతంగా పనిచేసిన నాయకులు, స్వార్థం కోసం వివిధ పార్టీల చేరడం జరుగుతుందన్నారు. నాయకులు పోయిన ఓటర్లు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం తథ్యమన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ శుక్రవారం 280 రోజులకు చేరుకుంది. ఆర్యవైశ్య నాయకులు దొంతుల సత్యనారాయణ, గోలి సంతోష్ జన్మదిన పురస్కరించుకొని, అల్పాహారంతో పాటు, బిర్యానీ, అరటి పండ్లు, బ్రెడ్, బిస్కెట్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ నాగేందర్, లయన్ ఎల్లం రాజు, శ్రీధర్, కాశీనాథ్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

10న తై బజార్ వేలం పాట...

నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 15 నుండి 30 వరకు అచారసాంప్రదాయంగా నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సాల సందర్భంగా జాతర తై బజార్ వేలం పాట ఈ నెల 10న టీటీడీ కల్యాణ మండప అవరణంలో నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈఓ విశ్వనాథ శర్మ శుక్రవారం తెలిపారు. వ్యాపారస్తులు ప్రారంభం ముందు వరకు నిర్దేశించిన ధరావత్తు సొమ్ము నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఈఓ తెలిపారు.

8న సన్నహక సమావేశం..

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సాల సందర్బగా నిర్వహించే జాతర నిర్వహణపై సంబంధిత ప్రభుత్వ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ విశ్వనాథ శర్మ తెలిపారు.

ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తిలో గల శ్రీ కాశీ విశ్వేశ్వరం స్వామి అశ్వత్థ ఆంజనేయ దేవాలయ (రావి చెట్టు హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము గోపూజ, కలశస్థాపన, హెూమం, అభిషేకం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా కనుల పండువుగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిపంతులు, లక్ష్మణ్ గుప్త, బేతి మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్ గుప్త, నర్సింగరావు,,తదితరులున్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు అరెస్ట్



నవతెలంగాణ-కొండపాక

కొండపాక గ్రామానికి చెందిన రేపాక చందు అనే యువకునిపై హత్యా యత్నానికి పాల్పడిన ముగ్గురు నిందితులను కుకునూరు పల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కొండపాక గ్రామానికి చెందిన రేపాక చందు అనే వ్యక్తిపై పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన రేపాక అశోక్ (32) అతని తమ్ముళ్లు రేపాక నవీన్ (22), రేపాక సంతోష్ కుమార్ (28) ముగ్గురు కలిసి గురువారం దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డారు. సంఘటన జరిగిన నుంచి పరారీలో ఉన్నారు. వీరిని శుక్రవారం పట్టుకొని అరెస్టు చేసి విచారించి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపాడు.

శనిగరంలో మాజీ సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-కోహెడ

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు వెళ్తున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కోహెడ మండలంలోని శనిగరం స్టేజి వద్ద మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నేతను తిలకించేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపులా నిల్చుని పార్టీ జెండాలను ఊపుతూ జై తెలంగాణ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ఆయన వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయనతో పాటు కాన్వాయిల్లో సిద్దిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, మాజీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు పొన్నాల లక్ష్మయ్య, తిప్పారపు శ్రీకాంత్, కొక్కుల సురేష్, తిప్పారపు నాగరాజు, యాద అశోక్, జాలిగాం శంకర్, పొన్నాల శంకర్, మెతుకు లింగారెడ్డి, దయ్యాల రాజు, తాడిచెట్టు దయానంద్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

బాలల వికాసానికి బాలసాహిత్యం ఎంతో అవసరం, అలాంటి బాలసాహిత్యం బడిపిల్లలు రాయడం, నీతివంతమైన కథలు పుస్తకరూపంలో రావడం సంతోషమని చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా బడిపిల్లల కథలు రెండు పుస్తకాలు హైదరాబాద్‌లోని దక్కన్ ప్రెస్‌లో బాలచెలిమి, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్, ప్రొఫెసర్ రఘు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు చొక్కాపు వెంకటరమణ, కన్నెగంటి అనసూయ, బాలచెలిమి కన్వీనర్ గరిపల్లి అశోక్, సంపాదకులు ఉండ్రాళ్ళ రాజేశం చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ కల్మషం లేని బాలలు భవిష్యత్ తరాలకు నిర్మాతలన్నారు. సిద్దిపేట జిల్లాలో బాలసాహిత్య రచనలకు కొదువలేదని, బాలసాహిత్య వికాసంలో సిద్దిపేట ముందు నిలుస్తుందన్నారు. సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తక సంపాదకులు, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం బాలసాహిత్యంలో చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు టి.వెదాంతసూరి, వి ఆర్ శర్మ, కృష్ణమూర్తి, జానకిరామ్, రామన్, సుదర్శన్, పద్మావతి, నీరజ, గిరిజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.


దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-ములుగు

కొత్తూరు దళితులపై హెూలి పండుగ నాడు దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడు బాధితులు శ్రీకాంత్, ఎల్లారావు,దాస్‌లను శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ హెూలి పండుగ నాడు కొత్తూరు కూరగాయల మార్కెట్ యార్డులో హెూలి పండుగ నాటి రాత్రి దళితేతరులైన బుర్జుగాడి యాదగిరి,గణేష్ తదితరులు అధ్వర్యంలో దాడి చేసి కొట్టారని ఆరోపించారు. నిందితుల పై ఐపిసి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినప్పటికీ నిందితులను నేటికి అరెస్టు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఈ సంఘటన పై జాతీయ,రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ లను కలిసి పిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు పి.ఎల్లయ్య,మల్లయ్య, బాల్ నర్సయ్య,ఎర్ర మల్లేశం ,సత్యానారయణ నర్సింలు బాధితులు ఎల్లారావు,శ్రీకాంత్,దాస్ తదితరులు పాల్గొన్నారు.

నెలలు గడుస్తున్నా ఉపాధి కూలీలకు అందని డబ్బులు



నవతెలంగాణ-రాయపోల్

ఉపాధి హామీ పథకంలో ఎర్రటి ఎండను లెక్కచేయకుండా ఎంతో కష్టపడి పనిచేస్తే నెలలు గడిచినా కూలీ డబ్బులు రావడంలేదని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలో రాంసాగర్, కొత్తపల్లి గ్రామాలు ఉపాధి హామీ ప్రదేశాల సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. నెలలు గడుస్తున్నా కూలీలకు కూలి డబ్బులు అందకపోవడం బాధగా ఉందని కూలీలు వెల్లడించారన్నారు. ఎన్‌ఎంఎంఎస్ యాప్ ఆధార్ కార్డు లింక్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని అన్ని గ్రామాల్లో యధావిధిగా కొనసాగించి కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, రాంసాగర్, కొత్తపల్లి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- పెద్దమ్మతల్లి ఉత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అకాక్షించారు. మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి జాతర మహెూత్సవ వేడుకకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లి దీవెనలతో ముదిరాజుల ఆర్థికం, పాడి పంటలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు చెప్యాల శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

ధరణితో దగపడ్డామని అవేదన

మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన కొందరు దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో దగపడ్డామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనంబర్118,164 యందు భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు సుమారు 40 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం భూమిని పంపిణీ చేసి పట్టా పుస్తకాలు అందజేసిందని..నాటి నుంచి నేటి వరకు లబ్దిదారులందరం సాగు చేసుకుంటున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు.గతంలో పట్టా పాసు పుస్తకాలు ఉన్నప్పటికి ధరణితో ఆన్లైన్ యందు పట్టాదారు పేర్లు చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ చూపి పాస్ పుస్తకాలు ఇప్పించాలని బాధిత లబ్దిదారులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దామోదర్, రత్నాకర్ రెడ్డి, శానగొండ శరత్,తదితరులు అయన వెంట ఉన్నారు.

ప్రభుత్వం ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం అందించాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి
- ఆర్డీవో కార్యాలయం ముందు బీజేపీ రైతు దీక్ష



నవతెలంగాణ-సిద్దిపేట

ఎండిన, అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో రైతులకు లక్షల ఎకరాల్లో నష్టం జరిగిందన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యానికి జరిగిన నష్టాల్లో రైతులను ఆదుకోవడానికి ఎలక్షన్ కోడ్‌తో సంబంధం లేదని, నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు వంగ రామచందర్ రెడ్డి, గోనె మార్కండేయులు, విద్యాసాగర్, తొడుపునూరి వెంకటేశం, నరేష్, నీలం దినేష్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి

- చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట: తుక్కుగూడ సభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు, చేనేతలు విజయవంతం చేయాలని చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించనున్న జన జాతర సభకు సిద్దిపేట నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, పద్మశా లీలు రావాలని కోరారు. జనజాతర సభ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రజల ముందు మేనిఫెస్టోను ప్రకటిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తేనే చేనేతలకు మరిన్ని సౌకర్యాలు అందు తాయన్నా రు. ఇందిరమ్మ రాజ్యంలో కష్టపడి పని చేసుకుం టున్న చేనే తల ను ఆదుకోవడానికి కొత్త పథకాలను తీసుకొ స్తారన్నా రు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని పద్మశాలీలను, చేనేతలను కోరారు.

అసభ్యకరంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ పదో తరగతి కేంద్రంలో ఓ విద్యార్థినిపై అసభ్యకరంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశాడు. పరీక్ష రాసిన సమయంలో విద్యార్థిని తన పట్ల అసభ్యకరంగా వ్యవహరించాడని ఫిర్యాదు చేసింది. దాంతో అధికారులు విచారణ చేపట్టారు. అనంతరం సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విషయంపై ఎంఈఓ ను వివరణ కోరగా సస్పెన్షన్ ఉత్తర్వులు వాస్తవమేనని తెలిపాడు.

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని కలిసిన సిద్దిపేట జిల్లా నాయకులు



నవ తెలంగాణ - సిద్దిపేట

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించి, బీసీ సెల్ తరపున తప్పకుండా కృషి చేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముదిరాజ్ సంఘం నుంచి నీలం మధుకు టికెట్ రావడం పట్ల వెనుకబడిన వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. త్వరలో సిద్దిపేట అసెంబ్లీలో సీనియర్ నేతలందరితో నీలం మధు సమావేశం నిర్వహించి, ప్రచారం ప్రారంభిస్తారని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్‌గౌడ్ ,మండల అధ్యక్షులు మిద్దె ప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మోతే కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అన్ని రంగాల్లో అన్యాయం



నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి (టీడీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టీడీపీఎస్ జిల్లా కన్వీనర్ గా పెర్క కిశోర్ ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులు నేటికి వివక్షకు గురవుతున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి దేశ ప్రథమ పౌరుల వరకు అన్యాయం జరుగుతుందన్నారు. దళిత హక్కుల సాధన కోసమే టీడీపీఎస్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, బాలరాజు, శామ్యూల్, సురేశ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ వైర్ స్వీయ మరమ్మత్తులు చేయవద్దు



100 కెవిఏ ట్రాన్స్ఫార్మర్‌ను పరిశీలించిన డిఈ బాను ప్రసాద్

నవతెలంగాణ-తొగుట

తెగిపోయిన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ వైర్ స్వీయ మరమ్మత్తులను చేయవద్దని గజ్వేల్ డిఈ బాను ప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. వెంకట్రావు పేట గ్రామంలో గల సుతారి మల్లేశం పొలం వద్ద గల 100 కెవి ఏ ట్రాన్స్ఫార్మర్‌ను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. 3వ తేదిన రాత్రి 11 గంటలకు ఒక రైతుకు సంబంధిం చిన వ్యవసాయ మోటరు లోపం వలన ట్రాన్స్ఫార్మర్ వద్ద గల ఎల్టి ఫ్యూజ్ వైరు పోయిందని వారు తెలిపారన్నారు. ఈ విషయాన్ని రైతులు స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా రైతులే స్వయంగా ఎల్టి ఫ్యూజ్ వైర్ మార్చుకున్నారని చెప్పారు. ఈ విషయంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగాని, విద్యుత్ సంస్థ నిర్లక్ష్యంగాని లేదన్నారు. విద్యుత్ సర ఫరాలో ఏదైనా సమస్య ఉంటే గజ్వేల్ డివిజన్ నంబర్ 9490492078, సిద్దిపేట డివిజన్ నెం. 8333924847, హుస్నాబాద్ డివిజన్ నెం. 7901679075, సిద్దిపేట సర్కిల్ నెం. 73829 43931 సంప్రదించాలని రైతులకు, విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడి శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు వున్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య,పుర్మ ఆగం రెడ్డి, తడక లింగం, బందెల మహిపాల్ రెడ్డి, కాశెట్టి ఉపేందర్,పచ్చిమడ్ల వెంకటయ్య, కాటం శ్రీనివాస్,యాదగిరి, పర్శరా ములు, ప్రసాద్, దాసరి శ్రీకాంత్, నాగుల వెంకటేశం, నీలం సన్నీ, బుడిగె రమేష్, భూమని బాలరాజు, బాబు పాల్గొన్నారు.

పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తే- కటకటాల పాలు



నవ తెలంగాణ-రాయపోల్

నిరంతరం ప్రజలకు రక్షక భటులుగా ఉంటూ ప్రజలకు సేవలు అందచే పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని కటకటాలు పాలు కావాల్సిందేనని ఎస్సై రఘుపతి అన్నారు. శుక్రవారం పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులను అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి సుమారు 9.30 గంటలకు ఉదయపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, టెంకంపేట రామచంద్రం, టెంకంపేట నాగరాజులు తాగిన మైకంలో రాయపోల్ పోలీస్ స్టేషన్‌కి వచ్చి విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో గొడవపడి దుర్భషలాడారు. విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేయగా, వారు వినకపొగా మీరేం చేయలేరంటూ మెయిన్ రోడ్డు పైకి వెళ్లి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గించి, వాహనాలను ఆపుతూ వాటి కింద పడుకొని తమపై నుంచి వాహనం ఎక్కించాలని గొడవ చేశారు. పోలీస్‌ల విధులకు ఆటంకం కల్గించినారని బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం నిందితులిద్దరిని అరెస్ట్ చేసి గజ్వేల్ కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారిని జుడిషియల్ రిమాండ్‌కు పంపారు. ఎలాంటి వ్యక్తులైనా సరే పోలీస్ విధులలో ఉన్న సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ




పిఏసీఎస్ చైర్మన్ కె. హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపు తోందని పిఏసిఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డులో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నామమాత్రంగా కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపిం చారు. కొనుగోలు కేంద్రానికి రైతులు పొద్దుతిరుగు డును తీసుకువచ్చిన కొనుగోలు చేయడంలో అధి కారులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. కొను గోలు కేంద్రంలో పొద్దు తిరుగుడు నింపడానికి గోనే సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోక పోవడంతో రైతును తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుండి పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేదంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రానున్న వారం రోజులలో యాసంగి వరి పంట చేతికి వస్తుం దని, వచ్చిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో పోయ డానికి సరైన స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని సూచించారు. వాతా వరణ శాఖ వచ్చే ఏడు, ఎనిమిది తేదీలలో వర్షాలు పడతాయని తెలపడంతో పొద్దుతిరుగుడు రైతు లు ఆందోళనకు చెందుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.

సాహిత్యం మానవీయ విలువల్ని పెంపొందించే సాధనం



నవ తెలంగాణ-సిద్దిపేట

సాహిత్యం మానవీయ విలువల్ని పెంపొందించే సాధనంగా ఉపకరించాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండిమల్లారెడ్డి అన్నారు. శుక్రవారం వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనానికి వంగర నరసింహా రెడ్డి అధ్యక్షత వహించారు. సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అరవై మంది కవులు కవిత్వ పఠనం చేశారు. ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి కొండిమల్లారెడ్డి మాట్లాడుతూ వస్తు వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్న నేటి తరాన్ని చక్కదిద్ది సరైన మార్గంలో నడిపించేది సాహిత్యమేనని అన్నారు. ఈ బాధ్యతను కవులు, రచయితలే స్వీకరించాలని సూచించారు. మరొక అతిథి, ప్రముఖకవి గఫూర్ శిక్షక్ మట్లాడుతూ కవిత్వం సగటు మనిషికి బాసటగా నిలిచి, చతికిల పడిపోతున్న యువతరానికి మంచిబాటను చూపి ప్రజల కలలను సాకారం చేసేదిగా ఉండాలని సూచించారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు శ్రీ వేముగంటి నర్సింహాచార్యుల ఉగాది పురస్కారాలు అందజేసి, మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్కపెల్లి యాదగిరి, మహిపాల్, మహెందర్, రాజు, మహమూద్ పాష, అశోకరాజు, సుధాకర్, ఉమశంకర్, పద్మ బాలసరస్వతి, లక్ష్మి, సువర్ణ, తిరుపతి,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పాదరక్షల కాంట్రాక్టర్‌తో భక్తులకు ఇబ్బందులు

- భక్తుల చెప్పులు దాచి చెత్త బండిలో పారబోత
- లగేజీ బ్యాగుకు రూ.50 వసూలు
- భక్తులపై దాడికి పాల్పడ్డ కాంట్రాక్టర్
- పట్టించుకోని ఆలయ అధికారులు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రాంగణంలో ఉన్న పాదరక్షల కాంట్రాక్టర్ చర్యల వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల చెప్పులు భద్రపరిచే టెండర్‌లో పొందుపరిచిన నిబంధనలను బేఖాతరు చేస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నాడని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్‌దారు ఏర్పాటు చేసిన స్టాండ్ దగ్గర భక్తులు విడిచిన చెప్పులను మాత్రమే భద్రపరిచి నిర్దేశించిన రుసుమును భక్తుల నుంచి వసూలు చేసుకోవాలి. అలా కాకుండా నిబంధనలను అతిక్రమిస్తూ భక్తుల లగేజీ బ్యాగులను భద్రపరిచి ఒక్క బ్యాగుకు రూ.50 వసూలు చేసుకుంటున్నాడు. వివిధ వ్యాపార సముదాయాల ముందు భక్తులు విడిచిన చెప్పులను తెచ్చి దాచి ఉంచి అధిక డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, డబ్బులు ఇవ్వని భక్తుల చెప్పులను చెత్త సేకరించే ట్రాక్టర్లో పారబోస్తు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పలువురు భక్తులు వాపోయారు. ఇటీవల అధిక డబ్బులు వసూళ్ల విషయంలో హైదరాబాద్ షాద్ నగర్‌కు చెందిన భక్తులపై దాడి చేసి గాయపరిచాడు. ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా అధికారులను. ఆదేశించారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ మండలం అక్కారం 40 ఎంఎల్ సంప్, ఇంటర్మీడియేటరీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, కుకునూరుపల్లి మండలం తిప్పారం మల్లన్న సాగర్ రా వాటర్ పంపు హౌస్, మంగోల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ , కొండపాక ఇంటర్మిడియేటరీ పంపు హౌస్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ విజయ్ ప్రకాష్‌లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం జిల్లా సమీకృత కలెక్టరేట్ లో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో త్రాగునీరు సరఫరాపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు తగ్గిపోతాయన్నారు. ఇలాంటి సమయంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిద్దిపేట జిల్లాలో అవసరమైన త్రాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయి. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చూడాన్నారు. ఒక నెల స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని గ్రామాలలో బోర్లు, చేతిపంపులను మరమ్మత్తులు చేసి ఏదైనా త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య వస్తే గ్రిడ్ మరి ఇంట్రా ఇంజనీర్లు కలిసి పరిష్కరించాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు 24 గంటల లోపల నీటిని పునరుద్ధరించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్



ఏఈ ల ఫోన్ నెంబర్లను పోస్టర్ల ద్వారా ప్రదర్శించి ఏదైనా సమస్య వస్తే ఫోన్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు గ్రామాలను తనిఖీ చేసి వాటర్ సమస్య రాకుండా చూడాలన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు











నవతెలంగాణ-మర్కుక్

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, బడుగుల ఆశాజీవి బాబు జగ్జీవన్ రాం అని మహనీయుల జయంతి ఉత్సవాలు కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి,వంటి మామిడి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనీయుల ఉత్సవాల కమిటీ అద్వర్యంలో బాబు జగ్జీవన్ రాం 117 జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు శమ్మని కనకరాజు, చిని కృష్ణ,సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,ర్యాకం యాదగిరి,జగతి,అనిల్,బాను,అరుణ్, తదితరులున్నారు.

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

బాబు జగ్జీవన్ రామ్ ను భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, కౌన్సిలర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొకటి నలిని దేవి రవి , భోజు రమాదేవి రవి ,కోమటి స్వర్ణలత సత్యనారయణ , పెరుక భాగ్య రెడ్డి , పున్న లావణ్య సది , చిత్తరి పద్మ రవి , దొడ్డి శ్రీనివాస్ , బోల్లి కల్పన శ్రీనివాస్ ,వల్లపు రాజు , బొజ్జ హరీష్ ,వాల సుప్రజ నవీన్ రావు , కో ఆప్షన్ మెంబెర్స్ ఐలేని శంకర్ రెడ్డి ,యండి ఆయూబ్ ,బొల్లం శ్రీలత , బాల ఎల్లం ఎస్సై, శివ, గడిపేసారయ్య, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐఓసి కార్యాలయంలో ..

హుస్నాబాద్ ఐఓసి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆర్డిఓ రామ్మూర్తి శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రుక్మిణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

దళిత అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు,జగ్జీవన్ రాం కమిటీ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి కిష్టయ్య,కందికట్ల రాజు, దేవులపల్లి రాజేందర్, నరేష్, బిక్షపతి, ఆరెపల్లి కనకయ్య, రాజయ్య,అల్లిబిల్లి నర్సింగరావు, హరిబాబు, శంకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గ్రామస్తులతో కలిసి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ పోతరాజు మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణయ్య, , మాజీ సర్పంచ్లు ఎమ్మార్పీఎస్ నాయకులు సుందరగిరి భాస్కర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ వేర్వేరుగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిల్ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి దినోత్సవాన్ని కుల సంఘాల నాయకులు శుక్రవారం నిర్వహించారు. అయన చిత్ర పటానికి అయా కుల సంఘాల నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు.

మా వార్డుకు వస్తే అడ్డుకుంటాం

బిఆర్ఎస్ నాయకులకు దళితులంటే ఎందుకు వివక్ష

రాజనర్సు, కొండం సంపత్‌రెడ్డి వల్లే హరీశ్‌రావుకు మెజార్టీ తగ్గింది

కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్

నవ తెలంగాణ - సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన తర్వాత మా వార్డుకు ఎమ్మెల్యే హరీశ్ రావు ఏమి చేశారో చెప్పాలని, దళిత వార్డులలో దళిత బంధు, డబ్బుల బెడ్ రూమ్ విషయంలో అన్యాయమే జరిగిందని, ఎంపీ ఎన్నికలలో తమ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి, హరీశ్‌రావు ఎవరు తిరిగినా అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ సాకి బాల లక్ష్మి తో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా గెలిచిన తనను హరీశ్ రావు ఇంటికి వచ్చి కండువా కప్పి పార్టీలోకి తీసుకున్నారని, అప్పటినుండి తమ వార్డ్ కు అన్యాయమే జరిగిందని అందుకే తిరిగి సొంతగూటి కాంగ్రెస్ లోకి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చేరినట్లు తెలిపారు. గత కౌన్సిలర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ లో ఉన్న సాయి ప్రేమ్, సువర్ణ లక్ష్మి లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని ప్రచారం చేశారని, వారికి తమను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో దళితులకు 100 డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పిన హరీశ్ రావు కేవలం 30 మాత్రమే ఇచ్చాడని, 100 శాతం దళితులు ఉన్న దళిత వార్డులలో నలుగురు ఐదుగురికి మాత్రమే దళిత బంధు ఇచ్చారని, అగ్రవర్ణ కౌన్సిలర్ల వార్డుల్లో మాత్రం ఎక్కువమందికి దళిత బంధు ఇచ్చారని అన్నారు. నెలకు లక్ష రూపాయల ప్రభుత్వ జీతం తీసుకుంటున్న వారి కుటుంబానికి కూడా దళిత బంధు ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. హరీశ్ రావుకు స్థానికంగా ఉన్న నాయకులు కనపడలేదా, జనగామ నుండి వచ్చిన కొండం సంపత్ రెడ్డికి పార్టీ పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చారని ప్రశ్నించారు. 1340 సర్వే నెంబర్ లో 58, 59 జీవోల కింద రెగ్యులరైజ్ చేసుకున్న వారి నుండి సంపత్ రెడ్డి డబ్బులు ఇవ్వందే మున్సిపల్ ఆఫీస్ నుండి ఇంటి నంబరు, విద్యుత్ శాఖ నుండి మీటర్ ఇవ్వకుండా అడ్డుకున్నాడని, తన సతీమణి కౌన్సిలర్ స్టాంపు ఉంటేనే ఇవ్వాలని చెప్పినట్లు ఆరోపించారు. తన బంధువుల స్థల విషయంలో కూడా తానే స్వయంగా డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పట్టణంలో చైర్మన్ పదవిని అనుభవిస్తున్న రాజనర్సు పైన అవిశ్వాసం తీసుకురావాలని డిసెంబర్ 31న జరిగిన దావతులో అనుకున్నామని, హరీశ్ రావు దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్లు తెలిపారు. పాత కలెక్టరేట్ భవనానికి కోటి రూపాయలు మంజూరు అయితే సంపత్ రెడ్డి, రాజనర్సుల మూలంగానే డబ్బులు రాకుండా పోయాయని ఆరోపించారు. ఆ విషయంలో దళితుల మధ్య కూడా చిచ్చుపెట్టే ప్రయత్నం వారు చేశారని ఆరోపించారు. గత కాంగ్రెస్ పాలనలో సిసి రోడ్లు పోయాలంటే కాంట్రాక్టర్ కౌన్సిలర్ సూచనల ప్రకారం కాలనీలో సీసీ పోసే వారిని, బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్లను కౌన్సిలర్లు అడిగే పరిస్థితి చేరిందన్నారు. తాను కౌన్సిలర్ కాకముందే గీతారెడ్డి చేతుల మీదుగా 20 లక్షలతో ఒక భవనానికి, పోచమ్మ గుడికి 5 లక్షలతో అభివృద్ధి పనులు చేయించినట్లు తెలిపారు. పట్టణంలోని దళితుల భూములలోనే అనేక కార్యాలయాల భవనాలు నిర్మించారని, దళితులంటే ఎందుకు కక్ష అని అన్నారు. భవిష్యత్తులో తప్పనిసరిగా మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి తన భార్య బాల్ లక్ష్మి ని చైర్మన్ చేయడానికి కృషి చేస్తానని, ఇతర కౌన్సిలర్లు కూడా తనకు సహకారం అందిస్తారని అన్నారు. హరీశ్ రావుకు మెజార్టీ తగ్గడానికి రాజనర్సు, సంపత్ రెడ్డిల పనితీరే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలను నరేష్, ప్రసాద్, రవి, యాదగిరి, మహేందర్ ,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు





నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని దామరకుంట,కాశిరెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ ,సింగం వెంకటేష్ అద్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో దామరకుంట, కాశిరెడ్డిపల్లి గ్రామాలలో తాజా మాజీ వార్డు సభ్యులు బి.కవిత కుమార్ యాదవ్, ఎస్.నాగమణి నర్సింలు, ఎన్.పరమేష్, జె. బాలచంద్రం, దేవి రమేష్, బానురాధ, బి రాజు, రవి గౌడ్, బాలరాజు, పి.మహేందర్ రెడ్డి, కిష్టయ్య, బాలయ్య,సంజీవ, వెంకటేష్, పరశురాం, బి. అంజనేయులు, దుబ్బాక యాదగిరి .మహేందర్ సింగం బాబురావు. జి . గణేష్. ఎస్.చంద్రయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నర్సారెడ్డి అద్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఈ కారక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, నాయకులు గుర్రాల నర్సింలు, వనం అంజనేయులు, పత్తి శంకర్ యాదవ్, రవి, తదితరులున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు విడుదల చేయాలి

ఉద్యోగ విరమణ పొందిన వారికి బాండ్లు ఎలా ఇస్తారు!

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు తక్షణమే నాలుగు డిఏలు ఇవ్వాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడుస్తున్నా ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలోదొక్కి ఎన్నికల కోడును ముందుకు వేస్తుందన్నారు. ఎన్నికల సంఘానికి లేఖ రాసి వెంటనే నాలుగు డీఏలను అమలు చేయాలన్నారు. క్యాబినెట్ మీటింగ్‌లో ఉద్యోగులకు సంబంధించిన డిఏల పై నిర్ణయం తీసుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి ఎన్నికల కోడ్ వచ్చిందని సాకుతో చేతులు దులిపేసుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు ఉద్యోగులకు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాలని, కానీ ప్రభుత్వం బాండ్లు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల ఉద్యోగులు భవిష్యత్తు నిలబెట్టుకున్నందుకు అవసరం ఉన్న డబ్బును చెల్లించాలన్నారు. బాండ్లు ఇస్తే బాగుండదన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేశారో చెప్పాలన్నారు. పేదలను మభ్యపెట్టి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. గొర్రె కాపరులకు ఇప్పటివరకు పంపిణీ లేదని కట్టిన డీడీలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మాటలు కోటలు దాటుతున్నాయని, పని మాత్రం గడప దాటడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మెదక్ పార్లమెంటు అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్


నవ తెలంగాణ -హుస్నాబాద్ రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టే తుక్కుగూడ బహిరంగ సభకు హుస్నాబాద్ నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు , అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య , మడత యాదవ రెడ్డి , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్ లో శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు, భజనలు, కోలాటంతో శివపార్వతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సారబుడ్ల జనార్ధన్ రెడ్డి,వంటేరు రాజశేఖర్ రెడ్డి,మొగుళ్ళ నర్సింహ రెడ్డి,అనుముల హన్మంత రెడ్డి,మొగుళ్ళ మాణిక్యరెడ్డి,కాసాని చెన్నారెడ్డి,అనుముల నర్సింహారెడ్డి, గొట్టం రంగా రెడ్డి, వంటేరు రాంగోపాల్ రెడ్డి, కాసాని ఏళ్ల రెడ్డి, తేలు శ్రీశైలం,బండి మల్లేశం, బాల్ద మల్లేశం, కాయిత కృష్ణమూర్తి,కోడెల రమేష్, జేష్ఠ రాజు,బండి క్రాంతి కుమార్,పెంబర్తి అనిల్ తదితరులు హాజరైనారు.

నిరుపేద కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- గజ్వేల్

మండలంలోని కోమటి బండ గ్రామనికి చెందిన షేక్ రవీందర్ (30) ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. .అదే విధంగా అదే గ్రామానికి చెందిన ఉబ్బని ఆంజనేయులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా వారిని కూడా పరామర్శించారు. మరో కుటుంబానికి చెందిన షేక్ ప్రశాంత్(20) గత ఫిబ్రవరి నెలలో రోడ్డుమీద ప్రమాదం సంభవించి కోమాలోకి వెళ్లగా ఆరోగ్యం కుదుటపడి ఇటీవల ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకుని ప్రశాంత్ ని పరామర్శించి వారికి కూడా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తుం శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నర్సింహులు, బారసా నాయకులు బురాన్, నిజామోద్దీన్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.